క్లుప్తంగా

11వ రోజుకు డైలీవేజ్ కార్మికుల సమ్మె

కడ్తాల్: గిరిజన ఆశ్రమ పాఠశాలలు, హాస్టల్లలో పనిచేస్తున్న డైలీవేజ్ వర్కర్ల సమస్యలను పరిష్కరించాలని వారు డిమాండ్ చేశారు. సమస్యల పరిష్కారం కోసం తెలంగాణ గిరిజన ఆశ్రమ పాఠశాలలు, హాస్టల్స్ డైలీవేజ్ కాంటినింజెట్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో చేపట్టిన సమ్మె సోమవారం 11వ రోజుకు చేరుకుంది. డైలీవేజ్ కార్మికుల జేఏసీ ఆధ్వర్యంలో తహసీల్దార్ ముంతాజ్‌కు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో డైలీవేజ్ సిబ్బంది సైదమ్మ, సుమలత, శోభ, పాండు, వాసు, మస్రు, లక్ష్మి, చంద్రకళ, శ్రీశైలం తదితరులు ఉన్నారు.

దసరా ఉత్సవాల ఏర్పాట్లకు వినతి



మున్సిపల్ కమిషనర్ శంకర్‌కు వినతిపత్రం అందిస్తున్న బీజేపీ నాయకులు

ఆమనగల్లు: పట్టణంలో నిర్వహించే దసరా ఉత్సవాలకు ఏర్పాట్లు చేయాలని బీజేపీ నాయకులు కోరారు. ఈ మేరకు వారు సోమవారం మున్సిపల్ కమిషనర్ శంకర్‌కు వినతిపత్రం అందించారు. అంతర్గత రోడ్ల మరమ్మతులు, లైటింగ్, రావణదహణ కార్యక్రమాలకు పకడ్బందీ ఏర్పాటు చేయాలని పేర్కొన్నారు. సద్దుల బతుకమ్మ రోజు కూరగాయల మార్కెట్ నుంచి చెరువు వరకు లైటింగ్ ఏర్పాటు చేయాలన్నారు. వినతిపత్రం ఇచ్చిన వారిలో నర్సింహ, విక్రంరెడ్డి, లక్ష్మణ్, శ్రీకాంత్ సింగ్, చెన్నకేశవులు, రాములునాయక్, పాషా, రవిరాథోడ్ తదితరులు ఉన్నారు.

టోకెన్ల వారీగా యూరియా పంపిణీ

మండల వ్యవసాయ అధికారి అరుణకుమారి



యూరియా పంపిణీ కేంద్రం వద్ద ఏఓ అరుణకుమారి

మాడ్గుల: మాడ్గుల మండల కేంద్రంలో పీఏసీఎస్, రైతు ఆగ్రో కేంద్రాల్లో సోమవారం రైతులకు యూరియా పంపిణీ చేశారు. ఈ మేరకు మండల వ్యవసాయ అధికారి అరుణకుమారి అక్కడకు చేరుకుని సరఫరా తీరును పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. మండల కేంద్రానికి 61టన్నుల యూరియా వచ్చిందని పీఏసీఎస్‌లో టోకెన్ల వారీగా పంపిణీ చేస్తున్నామని చెప్పారు. టోకెన్లు లేని రైతులకు ఆగ్రో కేంద్రాల వద్ద లైన్లు ఏర్పాటు అందజేస్తున్నామన్నారు. మంగళవారం పీఏసీఎస్‌కు 25 టన్నుల యూరియా వస్తుందన్నారు. రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని.. సరిపడా యూరియా పంపిణీ చేసేందుకు చర్యలు తీసుకున్నామన్నారు.

40 ఏళ్లుగా దుస్తుల పంపిణీ

కాంగ్రెస్ సీనియర్ నాయకుడు ఈసీ శేఖర్‌గౌడ్



పంపిణీకి సిద్ధంగా ఉన్న దుస్తులు చూపుతున్న ఈసీ శేఖర్‌గౌడ్

ఇబ్రహీంపట్నం రూరల్: ప్రజలంతా దసరా పండగను ప్రశాంతంగా జరుపుకోవాలని కాంగ్రెస్ సీనియర్ నాయకుడు ఈసీ శేఖర్‌గౌడ్ (మామా) అన్నారు. సోమవారం ఆదిబట్లలోని ఆయన వ్యవసాయ క్షేత్రంలో విలేకరులతో మాట్లాడుతూ.. 40 ఏళ్లుగా పేదలకు దసరా పండగకు దుస్తులు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. ఆడ ,మగ, ప్రాంత తేడాలు లేకుండా అడిగినవారందిరికీ కొత్త బట్టలు పంపిణీ చేస్తున్నామని చెప్పారు. రూ.2 లక్షలతో కొత్త బట్టలు సిద్ధం చేసినట్లు వివరించారు . ముందుగా పంచాయతీల్లో పని చేసే కార్మికులకు ప్రాధాన్యత ఇస్తానన్నారు. డబ్బులు లేక కొత్త బట్టలు కొనుగోలు చేయలేక ఉన్న వారికి శేఖర్‌మామ అండగా ఉంటాడని చెప్పారు.

ఇంటి నిర్మాణానికి చేయూత

ఆమనగల్లు: మండల పరిధిలోని పోలెపల్లి గ్రామానికి చెందిన లాలయ్య ఇంటి నిర్మాణానికి ఉప్పల చారిటబుల్ ట్రస్టు చైర్మన్, జెడ్పీటీసీ మాజీ సభ్యుడు ఉప్పల వెంకటేశ్ చేయూత అందించారు. లాలయ్య ఇంటి నిర్మాణానికి అవసరమైన 40 బస్తాల సిమెంట్, రెండు ట్రాక్టర్ల ఇసుకను సోమవారం అందించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ లాలయ్య, నాయకులు వెంకటయ్య, తిరుపతయ్యగౌడ్, వెంకటయ్యగౌడ్, వెంకటేశ్, రాజు, శ్రీకాంత్, సింగిల్‌విండో వైస్ చైర్మన్ సత్యం ఉన్నారు.



ఆమనగల్లు: అమ్మవారి పూజలో భక్తులు



ఆమనగల్లు: హోమం చేస్తున్న ఆర్యవైశ్య సంఘం నాయకులు

బాలా త్రిపురసుందరీ దేవిగా అమ్మవారు

వైభవంగా దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలు ప్రారంభం

దేవీ శరన్నవరాత్రి ఉత్సవాల సందర్భంగా ఇబ్రహీంపట్నం, కడ్తాల్ నియోజకవర్గ పరిధిలో ఆలయాల్లో, అమ్మవారి మండపాల వద్ద తొలిరోజు ప్రత్యేక పూజలు చేశారు. పలు ఆలయాల్లో హోమాలు చేశారు. పూజల అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు.

– ఇబ్రహీంపట్నం, ఆమనగల్లు జోన్ బృందం



ఇబ్రహీంపట్నం రూరల్: నెర్రపల్లిలో మార్కెట్‌కమిటీ చైర్మన్ చిలుక మధుసూదన్‌రెడ్డి దంపతులు



ఆమనగల్లు: కోనాపూర్ దుర్గామాత సేవాసమితి ఆధ్వర్యంలో..



ఇబ్రహీంపట్నం రూరల్: బొంగ్లూర్‌లో శ్రీనివాస్‌రెడ్డి దంపతులు



కడ్తాల్: అన్నపూర్ణేశ్వరి మాత పూజలో నాయకులు

రైతుల పోరాటానికి మద్దతు



నిరసన వ్యక్తం చేస్తున్న రైతులు

కడ్తాల్ మాజీ ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్

కడ్తాల్: 765 కేవీ బీదర్–మహేశ్వరం హైటెన్షన్ విద్యుత్ లైన్ అలైన్‌మెంట్‌ను మార్చేవరకు రైతుల పోరాటానికి మద్దతుగా నిలుస్తామని మాజీ ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ అన్నారు. మండల కేంద్రంలో రైతులు చేపట్టిన రిలే దీక్షలు సోమవారం 15వరోజుకు చేరాయి. ఈ మేరకు బాధిత రైతులు మండల కేంద్రంలో శ్రీశైలం–హైదరాబాద్ జాతీయ రహదారిపై అర్ధనగ్న ప్రదర్శనతో నిరసన వ్యక్తం చేశారు. దీక్షకు మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ సంఘీభావం ప్రకటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. టిపుల్‌ఆర్, గ్రీన్‌ఫీల్డ్ రోడ్ల ఏర్పాటుకు సైతం ప్రభుత్వం బలవంతంగా భూసేకరణ చేస్తోందని విమర్శించారు. పారిశ్రామిక వేత్తలు, కొందరు బడా నేతలకు మేలు చేసేందుకు అలైన్‌మెంట్‌లు మారుస్తున్నారని ఆరోపించారు. బీఆర్‌ఎస్ హయంలో రైతులకు నష్టం కలగకుండా జాగ్రత్తలు తీసుకుంటే ప్రస్తుత ప్రభుత్వ అలైన్‌మెంట్‌తో సన్న, చిన్న కారు రైతులు ఎక్కువ శాతం భూములు కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ నెల 25న బీఆర్‌ఎస్ భవన్‌లో ట్రిపుల్ ఆర్, గ్రీన్‌ఫీల్డ్‌రోడ్డు, 765 కేవీ హైటెన్షన్‌లైన్ ఏర్పాటులో భూములు కోల్పోతున్న రైతులతో సమావేశాన్ని ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. కడ్తాల్, ఆమనగల్లు, మాడ్గుల, తలకొండపల్లి మండలాల భూ నిర్వాసితులు పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ మాజీ సభ్యుడు దశరథ్‌నాయక్, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు పరమేశ్, మాజీ సర్పంచ్ లక్ష్మీనర్సింహారెడ్డి, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాఘవేందర్, రామకృష్ణ, పెంటారెడ్డి, పర్వత్‌కుమార్, రాజేందర్‌యాదవ్, మహేశ్, రైతులు రాములుయాదవ్, వెంకటేశ్, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వాస్పత్రిలో 'సేవ పఖ్వాడా'

యాచారం: సేవ పఖ్వాడా కార్యక్రమంలో భాగంగా సోమవారం బీజేపీ శ్రేణులు యాచారం ప్రభుత్వ ఆస్పత్రి ఆవరణలో శుభ్రత కార్యక్రమాన్ని చేపట్టారు. బీజేపీ మండల అధ్యక్షుడు జర్పుల విజయ్‌నాయక్ ఆధ్వర్యంలో వాటర్ ట్యాంకును శుభ్రం చేశారు. పిచ్చి మొక్కలను తొలగించారు. ఈ సందర్భంగా విజయ్‌నాయక్ మాట్లాడుతూ.. ప్రధాని మోదీ జన్మదినాన్ని పురస్కరించుకుని ప్రజలకు మరింత చేరువయ్యేందుకు సేవా కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల అధ్యక్షుడు తాండ్ర రవీందర్, నాయకులు గోగికార్ రమేష్, జగదీష్ యాదవ్, విజయ్‌కుమార్, ఈశ్వర్, బీరప్ప, శాంతికుమార్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.



యాచారం ప్రభుత్వాస్పత్రి పరిసరాలను శుభ్రం చేస్తున్న బీజేపీ శ్రేణులు

అక్రమ అరెస్టులతో పోరాటాన్ని ఆపలేరు

ఎల్‌హెచ్‌పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు దశరథ్‌నాయక్

కడ్తాల్: అక్రమ అరెస్టులతో గిరిజనుల పోరాటాన్ని ఆపలేరని, లంబాడ హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడు, జెడ్పీటీసీ మాజీ సభ్యుడు జర్పుల దశరథ్‌నాయక్ అన్నారు. ఎన్నికలకు ముందు గిరిజనులకు ఇచ్చిన హమీలను నేరవేర్చాలని డిమాండ్ చేస్తూ, గిరిజన సంఘాలు సీఎం రేవంత్‌రెడ్డి ఇంటి ముట్టడికి పిలుపునిచ్చాయి. ఈ నేపథ్యంలో సోమవారం ఉదయమే దశరథ్‌నాయక్‌ను పోలీసులు ముందస్తు అరెస్ట్ చేసి ఠాణాకు తరలించారు. ఈ సందర్భంగా దశరథ్ నాయక్ మాట్లాడుతూ, ఎన్నికలకు ముందు గిరిజనులకు ఇచ్చిన హమీలను ప్రభుత్వం నిలబెట్టుకోవాలని డిమాండ్ చేశారు. అక్రమ అరెస్టులకు భయపడేది లేదని, హమీలను నేరవేర్చే వరకు ప్రభుత్వంపై పోరాడుతూనే ఉంటామని అన్నారు.



కడ్తాల్: పోలీసుల అదుపులో దశరథ్‌నాయక్ తదితరులు

ముందస్తు అరెస్టులు అప్రజాస్వామికం

మాడ్గుల: గిరిజన సంఘాలు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇంటి ముట్టడికి పిలుపునిచ్చిన నేపథ్యంలో ఎల్‌హెచ్‌పీఎస్ రాష్ట్ర నాయకుడు విజయ్‌నాయక్‌ను సోమవారం ముందస్తు అరెస్ట్ చేశారు. ఈ సందర్భంగా విజయ్‌నాయక్ మాట్లాడుతూ.. అరెస్టులతో ఉద్యమాన్ని అణచివేయలేరన్నారు. ముందస్తు అరెస్టులు అప్రజాస్వామికం అన్నారు.

ఎంపీ నిధులతోనే పల్లెలు అభివృద్ధి

మాజీ ఎమ్మెల్యే కేఎస్ రత్నం

చేవెళ్ల: నియోజకవర్గ అభివృద్ధికి ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డి ఎంతో కృషి చేస్తున్నారని చేవెళ్ల మాజీ ఎమ్మెల్యే కేఎస్ రత్నం అన్నారు. మండలంలోని నాంచేరిలో సోమవారం రూ.5 లక్షల ఎంపీ నిధులతో సీసీరోడ్డు పనులను స్థానిక నాయకులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రామాల అభివృద్ధికి కేంద్ర సహకారమే ఎక్కువగా ఉందన్నారు. కేంద్ర ప్రభుత్వం దేశంలోని అన్ని గ్రామాలను అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో ఉందని, ఇందులో భాగంగానే గతంలో ఎవరూ చేయని విధంగా ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డి నియోజకవర్గంలోని గ్రామాల అభివృద్ధికి ఎంపీ నిధులను భారీగా తీసుకొచ్చినట్లు తెలిపారు. గత బీఆర్‌ఎస్ ప్రభుత్వం నుంచి ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం వరకు గ్రామాల అభివృద్ధికి పెద్ద మొత్తంలో కేంద్రం నుంచి నిధులు వచ్చాయన్నారు. రెండేళ్లు దాటినా కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయటంలో పూర్తిగా విఫలమైందన్నారు. ప్రజలు బీఆర్‌ఎస్, కాంగ్రెస్ పార్టీలను నమ్మే పరిస్థితి లేదన్నారు. కార్యక్రమంలో బీజేపీ మున్సిపల్ అధ్యక్షుడు అత్తెల్లి అనంత్‌రెడ్డి, మండల అధ్యక్షుడు శ్రీకాంత్, నాయకులు రవీందర్‌రెడ్డి, జైశంకర్, అమరేందర్, జి.వెంకట్‌రెడ్డి, కుంచం శ్రీనివాస్, కుమార్, జయసింహ, గ్రామస్తులు తదితరులు ఉన్నారు.

ప్రజా సమస్యలపై ఉద్యమిస్తాం



తాళ్లపల్లిగూడ పంచాయతీ కార్యదర్శికి వినతిపత్రం అందజేస్తున్న సీపీఎం నాయకులు

సీపీఎం మండల కార్యదర్శి జంగయ్య

మంచాల: ప్రజాసమస్యలను గుర్తించి వాటిని పరిష్కరించేందుకు ఉద్యమిస్తామని సీపీఎం మండల కార్యదర్శి రావుల జంగయ్య అన్నారు. సోమవారం పార్టీ ఆధ్వర్యంలో మండల పరిధిలోని తాళ్లపల్లిగూడలో పర్యటించి ప్రజా సమస్యలను తెలుసున్నారు. ఈ సందర్భంగా జంగయ్య మాట్లాడుతూ.. గ్రామంలో డ్రైనేజీ వ్యవస్థ పాడైందని దీంతో దుర్వాసన వెదజల్లుతోందన్నారు. రోడ్లు సరిగా లేక రాకపోకలు ఇబ్బందిగా మారిందన్నారు. అర్హులందరికీ పెన్షన్లు మంజూరు చేయలేదని గుర్తించామన్నారు. ఈ మేరకు గ్రామ సమస్యలపై పంచాయతీ కార్యదర్శి రాజలక్ష్మికి వినతిపత్రం అందజేశామని తెలిపారు. ప్రభుత్వం స్పందించి సమస్యల పరిష్కారం కోసం కృషి చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు మల్లేష్, నాగరాజు, శివ, సాలమ్మ తదితరులు పాల్గొన్నారు.

తల్లీకూతురు అదృశ్యం

హస్తినాపురం: భర్తతో గొడవపడి కూతురితో సహా ఓ గృహిణి అదృశ్యమైన ఘటన వనస్థలిపురం పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసుల వివరాల ప్రకారం.. గోనెల కళ్యాణి, గోనెల రవి దంపతులు తన రెండున్నర సంవత్సరాల కూతురితో కలిసి ఆర్టీసీ కాలనీలో ఉంటున్నారు. ఈ నెల 18న ఇద్దరి నడుమ గొడవ జరిగింది. రవి పనికి వెళ్లిన తర్వాత కల్యాణి తన కుమార్తెను తీసుకుని వెళ్లిపోయింది. సాయంత్రం ఇంటికి వచ్చిన రవికు భార్య కూతురు కలిపించకపోవడంతో పోలీసులకు ఫిర్యాదు చేశాడు.



మహిళల ఆరోగ్యంపై శ్రద్ధ అవసరం



మహిళలకు వైద్య పరీక్షలు చేస్తున్న వైద్య బృందం

డాక్టర్ కిరణ్‌కుమార్

కడ్తాల్: మహిళా ఆరోగ్యమే ఆ కుటుంబ బలమని డాక్టర్ కిరణ్‌కుమార్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య ఉప కేంద్రంలో, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న స్వస్థ్ నారి స్వశక్తి పరివార్ అభియాన్ కార్యక్రమాన్ని సోమవారం స్థానిక నాయకులతో కలిసి ఆయన ప్రారంభించారు. రోగాలు దరిచేరకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. అనంతరం డాక్టర్ కిరణ్‌కుమార్, గైనకాలజిస్ట్ డాక్టర్ గౌరి ప్రియాంక, ఈఎన్‌టీ వైద్యురాలు మీనా కుమారి, ఎంఎల్‌హెచ్‌పీలు స్రవంతి, బిందు సీహెచ్‌ఓ రాంచంద్రయ్య, డీపీఎంఓ చంద్రశేఖర్‌రెడ్డి వైద్య బృందం ఆధ్వర్యంలో 120 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి, మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమాన్ని ఎంపీటీసీల ఫోరం జిల్లా మాజీ అధ్యక్షుడు గూడూరు శ్రీనివాస్‌రెడ్డి, సింగిల్‌విండో డైరెక్టర్ చేగూరి వెంకటేశ్, జహంగీర్‌అలీ, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బీచ్యానాయక్ తదితరులు పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్ ఎల్లమ్మ, ఏఎన్‌ఎంలు పుష్పావతమ్మ, రమాదేవి, లక్ష్మీదేవి, జ్యోతిలక్ష్మి, కవిత, అరుణమ్మ, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

చెత్తను ఎప్పటికప్పుడు తరలించాలి

చైతన్యపురి: రహదారులపై పేరుకుపోతున్న చెత్తను ఎప్పటికప్పుడు తరలించాలని చైతన్యపురి కార్పొరేటర్ రంగా నర్సింహగుప్తా అన్నారు. ఫణిగిరి కాలనీ, మారుతీనగర్ ఈస్ట్ కాలనీల్లో సోమవారం ఆయన పర్యటించి స్థానికులతో మాట్లాడారు. ఈ సందర్భంగా స్థానికులు పలు సమస్యలను కార్పొరేటర్ దృష్టికి తీసుకురాగా సంబంధిత అధికారులతో మాట్లాడి పరిష్కరించేలా చొరవ తీసుకుంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వర్క్ ఇన్‌స్పెక్టర్ రత్నసాయి, వాటర్‌వర్క్స్ మేనేజర్ గిరిధర్, జవాన్ శ్రీకాంత్, శానిటేషన్ సిబ్బంది శ్రీరాములు, కాలనీవాసులు శంకర్, విజయ్, సువర్ణ, ఉమేష్, మధు. జగన్, సందీప్, రాజేష్ నర్సింహారెడ్డి పాల్గొన్నారు.



కాలనీలో పర్యటిస్తున్న రంగానర్సింహగుప్తా

శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

పశువైద్యాధికారి మానసరెడ్డి

శంకర్‌పల్లి: గ్రామాల్లోకి ఏర్పాటు చేస్తున్న ఉచిత పశువైద్య శిబిరాలను పాడిరైతులు సద్వినియోగం చేసుకోవాలని శంకర్‌పల్లి పశువైద్యాధికారి మానస రెడ్డి అన్నారు. మండలంలోని కొత్తగూడలో సోమవారం సత్యసాయి సేవా సమితి ఆధ్వర్యంలో ఉచిత పునరుత్పత్తి పశువైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పశువులకు ఉచితంగా పునరుత్పత్తి పరీక్షలు చేశారు. మూగజీవాలకు సీజనల్‌గా వచ్చే వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలన్నారు. పాడి పశువులను జాగ్రత్తగా కాపాడుకుంటేనే పాల దిగుబడి పెరుగుతుందన్నారు. ఈ సందర్భంగా 37 ఆవులకు, 21 గేదెలకు గర్భకోశ చికిత్సలు, పాల దిగుబడికి సంబంధించిన చికిత్సలు చేసినట్లు తెలిపారు. వీటితో పాటు 42 దూడలకు, 45 మేకలకు నట్టల నివారణ మందులు పంపిణీ చేసినట్లు తెలిపారు. పశువులకు ఏ సమస్య వచ్చిన వెంటనే పశువైద్యులను సంప్రదించాలని సూచించారు. కార్యక్రమంలో సత్యసాయి ట్రస్ట్ డాక్టర్ రామన్న, పశువైద్య సిబ్బంది రాజ్యలక్ష్మి, భరత్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

పనితీరులో మార్పులేకే సమస్యలు



అల్మాస్‌గూడ ముంపు ప్రాంతాల్లో పర్యటిస్తున్న ఎమ్మెల్యే సబితారెడ్డి



బృందావన్‌కాలనీలో బాధితులతో మాట్లాడుతున్న అందెల

- అధికారులపై మాజీ మంత్రి సబితారెడ్డి ఆగ్రహం
- అత్యవసర పరిస్థితుల్లో బీఆర్‌ఎస్ శ్రేణులు అందుబాటులో ఉండాలని పిలుపు

బడంగ్‌పేట్: వందరోజుల ప్రణాళికలో నాలాల శుభ్రత చేయకపోవడం వల్లే కాలనీలు ముంపునకు గురవుతున్నాయని మాజీ మంత్రి, ఎమ్మెల్యే సబితారెడ్డి అన్నారు. సోమవారం ఆమె బడంగ్‌పేట మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని అల్మాస్‌గూడలో ముంపునకు గురైన జయ శంకర్ కాలనీ, సాయిరాం కాలనీల్లో సందర్శించారు. ఇళ్లల్లోకి చేరిన వరద, మురుగును పరిశీలించి బాధితులతో మాట్లాడారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. వంద రోజుల ప్రణాళిక సక్రమంగా అమలు చేయలేక పోవడం వల్లే ఈ పరిస్థితి ఏర్పడిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. వాతావరణ శాఖ ఎప్పటికప్పుడు హెచ్చరిస్తున్న అధికారుల్లో మార్పు రాకపోవడంపై మండిపడ్డారు. అత్యవసర పరిస్థితి ఏర్పడితే ప్రజలకు అందుబాటులో ఉండాలని బీఆర్‌ఎస్ నాయకులకు పిలుపునిచ్చారు. కమిషనర్ సరస్వతితో ఫోన్‌లో మాట్లాడి సమస్య పరిష్కరించేలా చూడాలని ఆదేశాలు జారీ చేశారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ కార్పొరేషన్ అధ్యక్షుడు రాంరెడ్డి, నాయకులు కృష్ణ, రాంరెడ్డి, శేఖర్‌రెడ్డి తదితరులున్నారు.

ప్రజా సమస్యలపై నిర్లక్ష్యం

కార్పొరేషన్ పరిధిలోని గుర్రంగూడ ముంపు ప్రాంతాల్లో సోమవారం రంగారెడ్డి జిల్లా స్థానిక సంస్థల ఎన్నికల కన్వీనర్, బీజేపీ నియోజకవర్గ ఇన్‌చార్జి అందెల శ్రీరాములు యాదవ్ పర్యటించారు. సాయిదుర్గా కాలనీ, బృందావన్ కాలనీ, పంచాయతీరాజ్ కాలనీ, శ్రీనివాసపురం, తడ్డం ఎన్‌క్లేవ్, అదిత్యనగర్ తదితర కాలనీలు ఆదివారం రాత్రి కురిసిన వర్షాలకు ముంపునకు గురయ్యాయి. వరద ముంపులోని ఇళ్లల్లో ఉన్న కాలనీవాసులతో, బాధితులతో మాట్లాడారు. ఈ సందర్భంగా అందెల మాట్లాడుతూ.. నాడు బీఆర్‌ఎస్, నేడు కాంగ్రెస్ ప్రభుత్వాలు ప్రజల పట్ల తీవ్ర నిర్లక్ష్యం వహిస్తున్నాయని మండి పడ్డారు. నాలాలను, డ్రైనేజీలను ఎప్పటికప్పుడు అధికారులు క్లీన్ చేయకపోవడం వల్లనే ఈ పరిస్థితి ఏర్పడిందన్నారు. కార్పొరేషన్ పరిధిలో ఏఏ ప్రాంతాలు, కాలనీలు ముంపునకు గురికాబడుతున్నాయో అధికారులకు తెలిసి కూడా అప్రమత్తంగా ఉండాలని సూచించకపోవడం బాధాకరమన్నారు. కార్పొరేషన్ అధికారులు ఇప్పటికైనా అప్రమత్తంగా ఉండాలని కోరారు. ముంపు కాలనీల కష్టాలు పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని కమిషనర్‌ను కోరారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు శంకర్, లక్ష్మారెడ్డి, బీజేపీ కార్పొరేషన్ అధ్యక్షుడు వీరకర్ణారెడ్డి, పార్టీ నాయకులు ఉన్నారు.

నీట మునిగిన గ్రీన్‌హోమ్స్ కాలనీ

నాదర్‌గుల్‌లోని సున్నం చెరువు నిండి అలుగు పారుతోంది. చెరువు కింద ఉన్న బడంగ్‌పేట–నాదర్‌గుల్ ప్రధాన రహదారికి ఆనుకుని ఉన్న గ్రీన్ హోమ్స్ కాలనీలోకి చెరువు నీరు, వరద చేరి కాలనీ ముంపునకు గురైంది. చెరువు అలుగును బాలాపూర్ మండల తహసీల్దార్ ఇందిరాదేవి, ఇరిగేషన్ అధికారులు, స్థానిక నాయకులతో కలిసి పరిశీలించారు. ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్లల్లో గ్రీన్‌హోమ్స్ కాలనీ వెంచర్ చేయడం వల్లే ఈ పరిస్థితి ఏర్పడింది. గత ప్రభుత్వ వైఫల్యం కారణంగా గ్రీన్ హోమ్స్ కాలనీ వరదలకు నిలయంగా మారిందని మాజీ సర్పంచ్ మర్రి హన్మంత్‌రెడ్డి, యూత్ కాంగ్రెస్ మహేశ్వరం నియోజకవర్గం అధ్యక్షుడు సుభాన్‌యాదవ్, ఎంపీటీసీ మాజీ సభ్యుడు ఆరోపించారు. ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్ల ఉన్న ఈ గ్రీన్‌హోమ్స్ కాలనీని ఫేస్‌లుగా చేసుకుంటూ సున్నం చెరువులోకి వెంచర్‌ను తీసుకుపోతున్నారని విమర్శించారు. అధికారులు స్పందించి కట్టడి చేయాలని డిమాండ్ చేశారు. కాలనీవాసులు పడుతున్న ఇబ్బందులను పరిగణలోకి తీసుకుని శాశ్వత పరిష్కారం కోసం ట్రంక్‌లైన్ వేయాలని అధికారులను కోరారు.